APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 31-12-2024 | సంపుటి : 15 | సంచిక : 170 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



సోషల్ ఆడిట్ గడువు పెంచాలి

2లో



కులకక్షాభ్రష్ట దుర్జాతి...

2లో


# మహానుభావులు!

## మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

- భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారత రత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానిం చింది. ఆయన సేవ లను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూప శిల్పి అని తెలం గాణ సీఎం రేవంత్‌రెడ్డి కొని యాడారు. మన్మోహన్ మృతి నేపథ్యం లో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థికశాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991–96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014 లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవ స్థను స్థిరంగా నిలిపారు. 2004–14 మధ్య ప్రధా నిగా అనేక సామాజిక కార్య క్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉ పాధిహామీ





## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం



2లో

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్



2లో

## దేశ ఆర్థిక వ్యవస్థకు దశ,దిశ చూపిన దార్శనికుడు

- మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు
- స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్



2లో



## హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

- మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్
- ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్

మిగతా 2వ పేజీలో...



## రేవంత్ దేనిలో గొప్పో పవన్‌కే తెలియాలి

- పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
- కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

**కరీంనగర్- నీలగిరివార్త :**

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు

మిగతా 2వ పేజీలో...




## వేడుకలకు వెరీఫైన్ ఏర్పాట్లు!

- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- సైబరాబాద్ పరిధిలో ఫ్లైఓవర్ల మూసివేత
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు

2లో

## ఢిల్లీకి వెళ్లి చూసి ఉంటే బాగుండేది కేసీఆర్!

- అర్థం కాని పజిల్‌లా వ్యవహరించటం గులాబీ బాస్‌కు కొత్తేం కాదు..
- ఒక్కోసారి ఆయన తీరు సామాన్యుడికే అర్థం కాని పరిస్థితి?
- కరడుగట్టిన రాజకీయ నేతలకు సైతం విస్మయానికి గురి చేయటం రివాజే!
- అందరు ఏం చేస్తారో అది మాత్రం చేయని తత్త్వం ఆయన సొంతం
- చరిత్రలో నిలిచి పోవాలని తపించే వారు ఎలా నిలుస్తారనేదే ముఖ్యం



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

అర్థంకానిపజిల్ లా వ్యవహరించటం గులాబీ బాస్ కేసీఆర్ కు కొత్తేం కాదు. అందరు ఏం చేస్తారో? అది మాత్రం చేయని తత్త్వం ఆయన సొంతం. అవసరానికి అనుకూలంగా వ్యవహరించిన వారి విషయంలో ఆయన ఒక్కోసారి ప్రదర్శించే తీరు సామాన్యుడికే అర్థం కాని పరిస్థితి? కరడుగట్టిన రాజకీయనేతలకు సైతం విస్మయానికి గురి చేయటం రివాజే! జబ్బు చేస్తే సూది మందు వేసుకోవటానికి ఇష్టపడని కేసీఆర్ తన కోసం తన వాదాన్ని నిజం చేసేందుకు కష్టపడిన వారిని చేయి కలిపిన వారి విషయంలో ఆయన ఎంత దూరంగా ఉంటారో? చూసినప్పుడు ఆయన్ను అమితంగా అభిమానించే వారికి సైతం ఆగ్రహానికి గురి చేసేలా చేస్తుంది. పోయిన ప్రాణం తిరిగి రాకపోవచ్చు. కానీ ఉన్న కాలంలో మన పట్ల సదరు

మిగతా 2వ పేజీలో...

## ఉత్తుత్తి కేసులతో న్యాయాన్ని అపహాస్యం చేస్తున్న రేవంత్!

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్రీడీ వ్యూహంతో ముందుకు వెళ్తోంది.
- కేసులో లేని దూకుడు తన విషయంలో మాత్రం అత్యుత్సాహం
- రేవంత్ ప్రభుత్వం రాజకీయ ప్రతీకారానికి తెగించింది
- ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తున్నానని కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఉండదు కదా!



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణలో గత ఏడాది కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్రీడీ వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. త్రీడీ వ్యూహం అంటే విధ్వంసం(డిస్ట్రక్షన్), దారిమళ్లింపు (డైవర్షన్),దృష్టి మళ్లించడం (డిస్ట్రాక్షన్)అని ఆయన అన్నారు . ఈ ఐడియాలజీ తోనే రేవంత్ ప్రభుత్వం రాజకీయ ప్రతీకారానికి తెగించిందన్నారు. ఆ నెపంతోనే తమపై కేసులు పెట్టినట్లు కేటీఆర్ ఆరోపించారు. కానీ ఏ ఒక్క కేసులోనే పస లేదన్నారు. అన్ని ఉ త్తుత్తి కేసులు పెట్టి, న్యాయాన్ని అపహాస్యం చేస్తున్నట్లు

మిగతా 2వ పేజీలో...

## ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

- క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి- నీలగిరివార్త :**

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతన్నాయి. ఎస్ఐపిఎస్ సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ. 5.18 నుంచి రూ. 4.80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో



మిగతా 2వ పేజీలో...



## నదిలో పడిపోయిన పెళ్లి వాహనం

71 మంది మృతి?

ఇథియోపియాలో ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కు ఒకటి నదిలో పడిపోవడంతో సుమారు 71 మంది మృతి చెందినట్టు తెలిసింది. దక్షిణ సిడామా ప్రాంత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బోనా జిల్లాలో ఈ ఘోర ప్రమాదం జరిగింది.వివాహ వేడుకకు వెళ్తున్న సమయంలో.. ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది.

2లో

## రైతుబంధుపై సోయి లేదు!

- రైతు కూలీల సాయంపై మాట మార్చిండ్రు
- రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు
- ప్రతీ ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్
- కాంగ్రెస్ సర్కారుపై ఎమ్మెల్సీ కవిత ధ్వజం



**హైదరాబాద్- నీలగిరివార్త :**

రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కన్నబిడ్డలను చూసు కున్నట్లుగా చూసుకున్నారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. రైతు బంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం.. ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని.. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని.. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా.. ఏం చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని

మిగతా 2వ పేజీలో...

# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

**అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించేవారని పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మో హన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చ రని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్ద పీట దక్కిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ ఛైర్‌లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు పొన్నం. దేశంలో 72 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. మన్మోహన్ సింగ్ హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, మెట్రో రైల్ ప్రాజెక్టులు ఇచ్చారని గుర్తు చేశారు పొన్నం. మన్మోహన్ మృతిపై ప్రపంచ దేశాలు స్పందించాయని.. మన్మోహన్ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు.

# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్నతీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సంద ర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలే దని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివం గత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివా ళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటిం చారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వా లనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నా మని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది.నా దేశం మేల్కొని ఉంది' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశ పెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్దాంతం, పీవీ నరసింహారావు నాయ కత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసు కొచ్చింది. కేవలం 15రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్చర్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు దాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలే దనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసిం హా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన దార్శనికుడు

- మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు
- స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్




**హైదరాబాద్- నీలగిరివార్త :** దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను బాగుచేసేందుకు పీవీ-మన్మోహన్ ద్వయం కృషి చేసిందని వెల్లడించారు. 1996లో కాంగ్రెస్ ఓటమికి ఆర్థిక సంస్కరణలూ కారణమని ఓ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిని చూసిన మన్మోహన్ సింగ్ కంటతడి పెట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విదేశాల్లోనూ ఆయనకు ఉన్నత ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటికంటే దేశమే ముఖ్యమని చాటిన గొప్ప వ్యక్తి మన్మోహన్ అని చెప్పారు.

# సోషల్ ఆడిట్ గడువు పెంచాలి

- రావినూతల కోటి మాదిగ
- మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది : ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్),**
**బ్యూరో ఇంచార్జీ - నీలగిరి వార్త :**



సోమవారం నాడు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ వర్గీకరణ విషయంలో జరుగుతున్న సోషల్ ఆడిట్ గడువు పెంచాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో భాగంగానే తానే స్వయంగా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కోటి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాలు చేసుకునే అధికారం ఉందని ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసే క్రమంలో గ్రామ సచివాలయాలలో ఎస్సీ కుల జాబితా ప్రదర్శిస్తున్నారు మాదిగ సామాజిక వర్గం మాల సామాజిక వర్గం గాను మాల సామాజిక వర్గం మాదిగ సామాజిక వర్గం హిందువులను క్రిస్టియన్ గాను గ్రామ సచివాలయంలో ప్రదర్శిస్తున్న జాబితాలో అవకతవకలు ఉన్నాయంటూ, వాటిని సరి చేసుకొనుటకు మరికొంత గడువు కావాలి అని కలెక్టర్ ను స్వయంగా కోరడం జరిగింది. గ్రామ సచివలయా లలో ప్రదర్శిస్తున్న జాబితాను సరిచేయకుండ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తే మాదిగ కులానికి అన్యాయం జరుగుతుంది. జిల్లాలో మాదిగ జనాభా నిష్పత్తి తక్కువగా ఉంది అని చూపించడం వలన రిజర్వేషన్లలో మాదిగలు నష్ట పోతారని కుల గణన పారదర్శకంగా చేపట్టాలి అని కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొండపి నియోజకవర్గ ఇంచార్జి రేణమాల మాధవ మాదిగ, మండల కన్వీనర్ రావినూతల వెంకటేష్ మాదిగ, మండల కో- కన్వీనర్స్ సూరపోగు మోజెష్ మాదిగ, పొనుగోటి ఉదయ్ కుమార్ మాదిగ, రాజేష్, క్రాంతి పాల్గొన్నారు.

# కులకక్షాభ్రష్ట దుర్జాతి అంటున్న దోవా రమేష్ రాంజీ





**సిగ్గు విడిచి హెచ్చు తగ్గుల కోసమై వర్గీకరణ అవసరమా : జిల్లాఅధ్యక్షులు పర్రె కోటయ్య**

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్),**
**బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త :**
ఒక్కొక్క కులానికి ఒక్కొక్క పదవి కట్టబెట్టటం ద్వారా ఆ కుల చైతన్యాన్ని నీరుగార్చ వచ్చునని రాజకీయ నాయకులు భావిస్తూన్నరంటూ, ఈ పదవుల వలలో చిక్కుకోవద్దని దళితులకు జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ పేర్కొన్నారు. సోమవారం నాడు గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను స్వయంగా కలిసి జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ ఉప-వర్గీకరణను చెల్లుబాటు చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పుపనిశ్చ-యాత్మక చర్య పై కొనసాగుతున్న చర్చలో ఒక మైలురాయన్నారు. ఈ న్యాయపరమైన చిక్కు సమస్య కంటే, ఈ తీర్పు కులం, సామాజిక న్యాయం మరియు నిశ్చయాత్మక కార్యాచరణ విధానాల అమలు, ప్రత్యేకించి సమానత్వం మరియు సమాన-త్వం, ఐక్యత మరియు విచ్ఛిన్నత మరియు చారిత్రక న్యాయం యొక్క సవాళ్ల యొక్క సంక్లిష్టతల పై లోతైన ప్రతిబింబం కోసం ఒక స్థలాన్ని తెరు-స్తుంది. సమకాలీన వాస్తవాలకు వ్యతిరేకంగా, కులాంతర అసమానతలను పరిష్కరించడానికి ఉప-వర్గీకరణ అవసరమైన సాధనమా లేదా దళిత సమాజం యొక్క సంఘీభావాన్ని విచ్ఛిన్నం చేయగల విభజన శక్తులా అనే చర్చలో ప్రధాన వివాదం ఉందన్నారు. అనంతరం బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు పర్రె కోటయ్య మాట్లాడుతూ సిగ్గు విడిచి హెచ్చు తగ్గుల కోసమై తన్నుకొనుట మాకు తప్పు గాదు అని వ్యంగ్యంగా నిందించాడు. దళితుల రాజ్యాధికారానికి వర్గీకరణ గొడ్డలి పెట్టని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయంలో ప్రదర్శించినటువంటి ఎస్సీ కులాల జాబితా చట్ట వ్యతిరేకమని జై భీమ్ రావు భారత్ పార్టీ అట్టి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జై భీమ్ రావ్ భారత్ పార్టీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి కూచిపూడి జాన్‌బాబు , సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు మాతంగి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ సెలబ్రేషన్‌పై పోలీసుల నిఘా

- మద్యం సేవించి రోడ్లపై తిరిగితే కేసులే!
- మూడు కమీషనరేట్ల పరిధిలో ఆంక్షలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. మద్యం సేవించి రోడ్లపై తిరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్ల పైకి వచ్చి న్యూసెన్స్ చేయొద్దంటూ మందుబా బులకు వార్నింగ్ ఇచ్చారు పోలీసులు. హైదరాబాద్ లోని మూడు కమీషనరేట్ల పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. మరోవైపు డ్రగ్స్ వినియోగిం చకుండా ఫోకస్ పెట్టిన పోలీసులు. పలు పబ్బు లలో బార్లలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్, ఎక్సైజ్, మాదాపూర్ పోలీసులు పలు బార్లలో తనిఖీలు నిర్వహించారు. మూడు కమీష నరేట్ల పరిధిలో కఠినమైన నిబంధనలు ఉంటాయని తెలిపారు. మరోవైపు న్యూఇయర్ వేడుకలకు సం బంధించి మూడు కమీష నరేట్ల పరిధి లో పోలీ సులు కఠినమైన నిబంధనలు అమలు చేశారు. డబ్బులు, బార్లలో ఈవెంట్లకు సంబంధించి అను మతి ఉన్న వారిని మాత్రమే న్యూఇయర్ వేడుకలు నిర్వహించాలని పోలీసులు తేల్చి చెప్పారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారుగా 34 పబ్ లు ఉన్నాయి. అందు లో 4పబ్ లకు ఈసారి నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు అనుమతి నిరాకరించారు పోలీసులు.

# నదిలో పడిపోయిన పెళ్లి వాహనం

**71 మంది మృతి?**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ఇథియోపియాలో ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కు ఒకటి నదిలో పడిపోవడంతో సుమారు 71 మంది మృతి చెందినట్టు తెలిసింది. దక్షిణ సిదామా ప్రాంత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బోనా జిల్లాలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. వివాహ వేడుకకు వెళ్తున్నసమ-యంలో.. ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. చనిపోయిన వారిలో 68 మంది పురుషులు ముగ్గురు మహిళలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మృతుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నట్లు తెలుస్తుంది, గాయపడిన వారిని బోనా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ప్రాంతీయ కమ్యూనికేషన్స్ బ్యూరో సోమవారం ఉదయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఇథియోపియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం, ప్రయాణికులం దరూ ఒక వివాహ వేడుకలకు వెళ్లి తిరుగు ప్రయాణం లో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు, స్థానికులు తెలిపారు.

# మహానుభావులు!

మొదటిపేజీ తరువాయి..

పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీల ను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మో హన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పా రు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియా డారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

# ఢిల్లీకి వెళ్లి చూసి ఉంటే బాగుండేది కేసీఆర్!

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తి ఎలా వ్యవహరించారన్న విషయాన్ని తలుచుకొని తమకున్న సంబంధాన్ని అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయిన వారి దగ్గర నిలబడి నాలుగు స్మృతుల్ని యాది చేసుకుంటే ఏమవుతుంది? అన్నదే ప్రశ్న? మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విషయాన్నే తీసుకోండి. ఆయన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చెప్పినట్లే చేసి ఉండొచ్చు. విమర్శకులు ఆయన్ను సోనియా రిమోట్‌గా అభివర్ణించి ఉండొచ్చు. అంతమాత్రానికే ఆయన్ను వెన్నుముక లేని ప్రధానిగా గుర్తు పెట్టుకోగలమా? చరిత్ర ఆయన్ను అలా అనుకుంటుందా? అంటే లేదనే చెప్పాలి. తనకున్న పరిమితుల్లోనూ దేశ ఆర్థిక వ్యవస్థకు తాను చేయాల్సిందంతా చేశారు. ఇచ్చారనటంలో ఎలాంటి సందేహం లేదు. కానీ దేశ హితం కోసం తన ప్రయత్నాల్ని ఎప్పుడూ ఆపింది లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయం లో సోనియా గాంధీ డిసైడ్ అయిన తర్వాత ఆపేవారెవరూ అప్పట్లో లేకపోవచ్చు కానీఆమె ఆలోచనలకు అప్పట్లో ప్రధానమంత్రి గా ఉన్న మన్మోహన్ కు నచ్చకున్నా దేశానికి హితం కాదని భావించినా తెలంగాణ ఏర్పాటు కల సాకారం అయ్యేది కాదు. ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణ ఏర్పాటులో మన్మోహన్ పాత్రను తక్కువ చేయలేం. తగ్గించి చూడలేం. అలా అని క్రెడిట్ మొత్తం ఆయన ఖాతాలో వేయలేం కానీ అడ్డు పడకుండా ఉండటం అడ్డు పుల్లలు వేయకుండా ఉండే తీరును మాత్రం మర్చిపోకూడదు. అలాంటి వ్యక్తి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయిన వేళ తెలంగాణ చాంపియన్ గా తెలంగాణకు బాపుగా భావించే కేసీఆర్ తన కలను సాకారం చేయటంలో కీలక భూమిక పోషించిన మన్మోహన్ ను కడసారి చూసి వస్తే ఏమవుతుంది? నిజమే ఇప్పుడు ఆయన దగ్గర అధికారం లేకపోవచ్చు. తాను మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు ఎదురుపడాల్సి రావొచ్చు. వారి కుటుంబాన్ని పలకరించాల్సి రావొచ్చు. అంత మాత్రానికే తనకున్న వ్యక్తిగత సంబంధాన్ని తన జీవితకాలంలో తీరదనుకున్న స్వప్నాన్ని సాకారం చేసిన వ్యక్తుల్లో ఒకరైన మన్మోహన్ సింగ్ ను కడసారి చూడటం అంజలి ఘటించటం ఆయనతో తనకున్న గురుతుల్ని యాది చేసుకోవటం లాంటివి చేస్తున్నానన్న విషయాన్ని అందరికి తెలిసేలా చేయటం కోసం ఢిల్లీకి వెళితే ఏమవుతుంది? తన గైర్హాజరీతో తన తీరును తక్కువగా చేసి మాట్లాడే ఛాన్సును గులాబీ బాస్ ఇచ్చారనటంలో ఎలాంటి సందేహం లేదు. చరిత్రలో నిలిచిపోవాలని తపించే వారు చరిత్రలో తాము ఎలా నిలుస్తామన్న విషయాన్ని పట్టించుకోవాలి కదా? అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు రాజకీయ పరిశీలకులు.

# రైతుబంధుపై సోయి లేదు!

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని.. తుపాకీ మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని.. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు మాత్రం విడుదల చేసిందని.. రైతులను నరకయాతన పెట్టడానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రీసర్వే చేసే ముందు భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని.. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనని.. నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని.. జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరని.. ఎంపీ ఉన్నా లేనట్లే.. ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారన్నారు. నిజామాబాద్‌కు ఆరు నెలల నుంచి పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని.. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదన్నారు. ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ విషయంలో కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్‌పై ఆలోచన లేదని, పట్టిలేదన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని.. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గిందన్నారు. కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగిందని.. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని.. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని.. తక్షణమే నిధులు విడుదల చేసి%% వర్సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్‌లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్‌లో నిద్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమన్నారు. బుల్డోజర్‌తో ప్రజల ఆస్తులు కూలగొడుతామని హెచ్చరిస్తు నా ్నరని.. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ప్రజల ఇళ్లపైకి బుల్డోజర్లను తీసుకెళ్తే మేము ఊరుకోబోమని హెచ్చరించారు.


# ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అం దుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు, పరిశ్రమలు ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

**ఉగాది నుంచి ఉచిత బస్సు ప్రయాణం**

అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోని మరో హామీని నెరవేర్చే దిశగా ఏపీ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరుపుతున్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీఎండీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అంశంపై తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ విధానం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.



# హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

మొదటిపేజీ తరువాయి..

కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొ÷ల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# ఉత్తుత్తి కేసులతో న్యాయాన్ని అపహాస్యం చేస్తున్న రేవంత్!

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. ఏసీబీ నమోదు చేసిన కేసులో బలం లేదని సీఎం రేవంత్‌కు తెలుసునని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో తాను ఎక్కడ మాట మార్చలేదని చెప్పినదానికే కట్టుబడి ఉన్నానన్నారు. ఈ-కార్ రేసు విషయంలో మంత్రి హోదాలోనే తానే డబ్బులు చెల్లించమన్నానని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం జరుగకపోతే ఈసీ, ఆర్‌బీఐ వద్దకు ప్రభుత్వం ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. డబ్బులు ముట్టిన వారిపై కేసులు ఎందుకు పట్టలేదని నిలదీశారు. ప్రభుత్వం కేసులతో భయపెట్టాలని చూస్తుందని వాటిని ఖచ్చితంగా ఎదుర్కొంటామన్నారు. తన కేసుల్లో ఈడీదూకుడుగా ఉందన్న ప్రచారం జరుగుతోందని అన్నారు. ఈడీ నుంచి నోటీసు వచ్చిందని అందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. ఈ విషయంపై కోర్టుకు చెబుతామని అన్నారు. కేసులోలేని దూకుడు తన విషయంలో మాత్రం అత్యుత్సాహం చూపుతోందని విమర్శించారు. తాను ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తున్నానని కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏదీ ఉండదు కదా? అన్నారు.

# రేవంత్ దేనిలో గొప్పో పవన్‌కే తెలియాలి

మొదటిపేజీ తరువాయి..

పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంత్యర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మిాషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమిషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

# విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్థానిక ఏవివి ఉన్నత పాఠశాలలో గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ చైర్మన్ చలపతి వెన్నమనేని ఆధ్వర్యంలో పాఠశాలకు సుమారు లక్ష 30 వేల విలువగల డిజిటల్ ప్రొజెక్టర్ను యాజమాన్యా నికి అందించడం జరిగినది. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ఈ ఉన్నత పాఠశాల లో చదువుకునే అందరూ బీదవారైనందున వారికి కార్పొరేట్ స్టైల్ దృశ్య శ్రవణ మరియు డిజిటల్ టెక్నాలజీ తో విద్యను అందించడంలో భాగంగా ఈ ప్రొజెక్టర్ను అందించడం జరిగింది దీనికి స్ఫూర్తి ఆచార్య చంద్రకాంతయ్య శ్రేష్ఠి గారు విలువలతో కూడిన విద్యా మరియు వైద్యం స్వతంత్రానికి పూర్వమే అందించారు వారు ప్రపంచానికే ఒక ఆదర్శమని ఇందులో భాగంగా మా ఆర్గనైజేషన్ తరపున మేము ఈ పాఠశాల విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భూజేందర్ రెడ్డి, లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్, గండ్ర రమణ (జనరల్ సెక్రెటరీ), అనిల్ హర్షణపెల్లి (గేట్స్ అమెరికా మెంబర్ ), సుకన్య క్రియేటివ్ రోబోటిక్ వరంగల్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మెడికల్ ఆరోగ్య అధికారికి ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)



ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో డిసెంబర్ 30

జిల్లా కమిటీలు సంయుక్తంగా సోమవారం ప్రతినిధి బృందం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జె ప్రేంసింగ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో, ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారిందన్నారు . నూతా శిశు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు ప్రధాన ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, న్యూరో సర్జన్, ఎమ్మారై స్కాన్, కార్డియాలజీ సిబ్బంది, ఆప్తమాలజీ కళ్ళు ఆపరేషన్ చేసిన తర్వాత పర్మినెంట్ కళ్లజోడును ఇవ్వాలన్నారు .రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచాలన్నారు .ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజల దగ్గర పార్కింగ్ రుసుం వసూలు ఆపి, వికలాంగులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలన్నారు .రఘునాథపాలెం మండల కేంద్రంలో మంచుకొండలో ఉన్న పిహెచ్.సి.కి చుట్టూ ప్రహరీగోడనువర్కర్లకు మీటింగ్ హాల్ ఓపెనింగ్ చేయాలన్నారు . కోయచలక, పెద్దఈర్లపుడిలో ఆయుర్వేద వైద్యశాల ఉందన్నారు . కానీ, వైద్యుడులేరని ఆమె ఆరోపించారు . పాపటపల్లి ఆరోగ్య కేంద్రంలో సొంత బిల్డింగ్ మంజూరు చేయాలన్నారు . డాక్టర్స్ ను నియమించాలన్నారు .చింతకాని పిహెచ్ సిలో స్టాఫ్ నర్స్ అంబులెన్స్ సౌకర్యం మరియు వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాలన్నారు .వైరా ఏరియా హాస్పిటల్ను సొంత బిల్డింగ్ నిర్మాణానికి బడ్జెట్ను కేటాయించాలన్నారు . వైరా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం శిథిలావస్థలో ఉన్నదన్నారు . తిరిగి పునర్ నిర్మాణం చేయాలన్నారు . నేలకొండపల్లి సిహెచ్సిని వంద పడకల ఆసుపత్రి చేయాలన్నారు . నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలన్నారు . ఎకరే సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ, జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, డివిజన్ కార్యదర్శి చైతన్య, ఇ స్వాతి,పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు జె భరత్, నాయకులు సి హెచ్ ధరణి కృష్ణ,రమేష్ జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇట్లుఇ చైతన్య , కార్యదర్శి ప్రగతి శీలి మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) జె భరత్, ప్రసిడెంట్ ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్)

# కన్నుల పండుగగా అయ్యప్ప రథయాత్ర నగర సంకీర్తన

## శివనగర్ పురవీధుల్లో ప్రతిధ్వనించిన అయ్యప్ప శరణు ఘోష



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డిసెంబర్ 30 స్వామి శరణం అయ్యప్ప శరణం భగవాన్ శరణం భగవతి శరణం శరణు ఘోషతో శివనగర్ పురవీధుల్లో అయ్యప్ప నామస్మరణ తో భజనలతో ప్రతిధ్వనించింది. సోమవారం శివనగర్ లో అయ్యప్ప రథయాత్ర కన్నుల పండుగ కొనసాగింది. ఎరుమేలి ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి గురుస్వామి బత్తిని సతీష్ కుమార్ వారి తండ్రి బత్తిని సాంబయ్య గౌడ్ జ్ఞాపకార్థం అయ్యప్ప రథయాత్ర నిర్మాణం చేపట్టారు. ప్రథమసారి. రథయాత్ర, నగర సంకీర్తన చేపట్టారు. 35వ డివిజన్ లోని సిద్ధిబుద్ధి విజయ గణపతి ఆలయం పూజారి శ్రీరామ్ శర్మ గురు స్వామి సారథ్యంలో సిద్ధిబుద్ధి దేవాలయం నుండి రథయాత్ర శివనగర్, 34, 35 డివిజన్లో కొనసాగింది దారి పొడవునా స్వామివారికి మంగళ నీరాజనాలతో భక్తులు స్వాగతం పలికారు , అయ్యప్ప మాలధారులు, గురుస్వాములు, రథయాత్రను వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రామారావు కృష్ణారావు మల్లయ్య పూజారి భాస్కర్ దేవేందర్ శంకరప్ప ల తో పాటు గురుస్వాములు బైరి శ్యాంసుందర్, మధుగురు స్వామి, ఊరుగొండ సురేష్, బోడకుంట్ల కృష్ణ, తిమ్మాపూర్ శ్రీనివాస్, వక్కల రాజు, ఆడేపు రాజేంద్రప్రసాద్, బత్తుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల్లో జోష్ నింపని బిజెపి మహా ధర్నా

## మహాధర్నాలో వచ్చామా కూర్చున్నామా పోయామా.

## కేంద్రం జిల్లాకు అందించిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరవేర్చడంలో జిల్లా బిజెపి శ్రేణుల వైఫల్యం.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధికి మారుపేరు బీజేపీబీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం పేరుతో సోమవారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో మహా ధర్నా చేపట్టింది. వారు మాట్లాడుతూ రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.. కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండి పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.

ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తా మంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయ మాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసు కుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమ ర్శించారు.వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్ మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని, ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపిం చారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పాలన.. బీజేపీ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీజేపీ అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి నగరానికి కేటాయించిన నిధులే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ పనులు చేపడితే ఎలా ఉంటుందో వరంగల్ రైల్వే స్టేషన్ చూస్తే అర్థమవుతుందన్నారు. వరంగల్‌కు బస్టాండ్ లేక.. సరైన బస్సులు రాక రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్‌దేనని విమర్శించారు.

ఈ మహాధర్నా కార్యక్రమంలో మాజీ మేయర్ టి రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ , రత్నం సతీష్ షా, గురుమూర్తి శివ, వన్నాల వెంకటరమణ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ రాణా ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ జిల్లా పదాధికారులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, డివిజన్/మండల అధ్యక్షులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం: ఎస్ ఎఫ్ ఐ

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కాలేజ్ , నందు ఎస్,ఎఫ్,ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ నాయకులు రవీంద్ర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యస్.భూపేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్,ఎఫ్,ఐ అని వారు అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేం ద్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినా దంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్న ప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యా విధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా



అవతరించిందన్నారు,నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్,ఎఫ్,ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన ప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, చందు వర్ధన్, ప్రశాంత్, కార్తీక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలు మొత్తం పరిష్కారం కావు సమగ్ర భూ సర్వే చేపట్టాలి

## మంత్రి వర్గ ఉప సంఘం సమావేశాలు పేరుతో రైతు భరోసా జాప్యం తగదు

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోడిసెంబర్30.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి -2024 కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి -2020 కంటే మెరుగైన ఆర్వో ఆర్ గా ఉండవచ్చు కానీ భూ సమస్యలు మొత్తం పరిష్కారం చేయలేదు అని , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలుకు సమగ్ర పరిష్కారం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లో భూములు సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది అని అప్పటి నుంచి భూములు అనేక మంది చేతులు మారి పట్టా ఒకరు పేరుతో ఉండి సాగులో మరొకరు ఉన్న పరిస్థితుల్లో సమగ్ర సర్వే చేసి అనుభవం ఆధారంగా హద్దులు నిర్ణయించి ప్రతి కమతానికీ భూధార్ నెంబర్ ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు . కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ ఆహ్వానించే పరిణామం అన్నారు, అనుభవదారు కాలం తోపాటు కౌలు రైతుల గుర్తింపు కూడా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు.రైతు భరోసా విధివిధానాలు రూపకల్పన పేరుతో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశాలు పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు, శాటిలైట్ చాయా చిత్రాలు ఆధారంగా రైతు భరోసా ఇవ్వడానికి వానాకాలం పంట, రబీ సీజన్లో పంట ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని అన్నారు, స్తానిక వ్యవసాయ అధికారులు సాగు సర్వే ప్రకారం రైతు భరోసా రెండు సీజన్‌లో తక్షణమే విడుదల చేసి రైతుల బ్యాంకు ఎకౌంటు కు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర రావు, వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త సంవత్సరం వేడుకల్లో నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు

## టి.గోపి మట్టేవాడ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నూతన సంవత్సర సందర్భంగా ప్రజలకు పోలీసువారి సూచనలు అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. మోటార్ సైకిల్స్ రాష్ డ్రైవింగ్ త్రిబుల్ డ్రైవింగ్ మీద కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది.ఎలాంటి చిన్న గొడవలకు దిగిన కఠినంగా యాక్షన్ తీసుకోనడం జరుగుతుంది. ఎక్కడ కూడా రాత్రుళ్ళు గుమి గూడి బహిరంగ ప్రదేశాల్లో తాగడం నిషేధ%శీ%. బట్టల బజారు బ్రిడ్జిని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున బారికేడ్ తో మూసివేయడం జరుగుతుంది.

ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ పోలీసు నిఘా బందోబస్తు ఉంటుంది.మైనర్ డ్రైవింగ్ పై చాలా కఠినమైన చర్యలు ఉంటాయి.

# యామ్స్ పెన్ దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎత్రికా రంగంలో 39 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్ట్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ యాంశాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన దినపత్రిక యామ్స్ పెన్ తెలుగు,ఇంగ్లీష్ భాషలలో రూపుదిద్దుకున్న సందర్భంగా దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ లోని వరంగల్ తూర్పు పరపతి జర్నలిస్ట్ సంఘ భవనంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన అంశాన్ని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న యాం స్పెయిన్ దినపత్రిక ఏకకాలంలో తెలుగు ఇంగ్లీష్ భాషలలో రావడం సంతోష్ దాయకమన్నారు అనతి కాలంలోనే ప్రజాదారణ పొంది అంచలంచెలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు జర్నలిస్ట్ పర్పతి సంఘం హెచ్ 143 అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్,ప్రధాన కార్యదర్శి బండి రవికుమార్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్ గౌడ్,కార్యదర్శి నీలారపు శివ,సీనియర్ జర్నలిస్ట్ వడిచర్ల శ్రీనివాస్,వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు కమటం వేణుగోపాల్,ప్రముఖ న్యాయవాది,మహానగరంలో దినపత్రిక ఎడిటర్ ఎర్రం శివశంకర్, ఆసెండ్ ఐటిఐ రవీందర్,సీనియర్ జర్నలిస్టులు శోభన్ కుమార్,టుడే ఫ్రీడమ్ వరంగల్,హన్మకొండ స్టాఫ్ రిపోర్టర్లు సతీష్ కుమార్,కందికట్ల వెంకట్,యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,హన్మకొండ రిపోర్టర్లు సమ్మూలాల్ సిద్ధూ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నప్రసాద వితరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రైల్వే స్టేషన్ వద్ద సోమవారం మధ్యాహ్నం అమావాస్య సందర్భంగా శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు పేదలకు అన్నదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంత జార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇంతేజార్ గంజ్ సిఐ ఎం.డి సుకూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12:45 నుండి 2:30 గంటల వరకు నిర్వహించారు. ఈ అన్నదానం దాదాపు 400 మందికి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ముద్దసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవరావు కార్యవర్గం ఏం రాజేందర్, ఏం శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, పి మల్లయ్య, ఎం శారద, ఎం రమాదేవి, వి ఇందిరా దేవి పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ సోదరుడికి శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ సోదరుడు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే వారి యొక్క నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తోపాటు మైనార్టీ నాయకులు మున్నాభాయ్, సయ్యద్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఆరు గ్యారెంటీల పథకాలు అందేలా చర్యలు: నగేష్ నాయక్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**
మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న అదిత్యనగర్ కి చెందిన ప్రజలకి అంత్యోదయ పథకం కి అర్హులు అయిన నిరుపేదల కి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకు మధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ కాలనీ లో మహిళలు, యువకుల తో సమావేశం ఏర్పాటు చేసి వారినుండి దరఖాస్తులను స్వీకరించి సంభందిత అధికారులకి అందజేసి ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులకు అందేలా శాయశక్తులా కృషి చేస్తామని ఈ సందర్భంగా నగేష్ నాయక్ తెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన డి. నగేష్ నాయక్ ను ఆదిత్యనగర్ కి చెందిన మహిళలు,యువత శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మునాఫ్, రహీమ్, హనీఫ్, చాంద్, హస్సన్, షమీ,ఫాతిమా, పెద్ది శెట్టి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



**హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 30):**
అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన హయత్ నగర్ ఠాణా పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీసుల వివరాల ప్రకారం సోమవారం ఉదయం 11 గంటల సమయంలో విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో ఎస్ఐ వెంకట్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి వాహనాలను తనఖీ చేస్తుండగా సూర్య నగర్ కాలనీ నుండి విజయవాడ హైవే పైకి వస్తున్న మహేంద్ర జీటో గూడ్స్ ఆటో %ూా 08 –ఖూా% 6212 ను ఆపి తనిఖీ చేయగా అందులో సుమారు 11 బస్తాలలో మూటలు కట్టిన ఫిడిఫ్ బియ్యం సుమారు 5 కింటాళ్ల ఉన్నాయి. డ్రైవర్ యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, పంచర్లబొడు తండ కు చెందిన జతురోత్తు కుమార్ వినాయక నగర్ కాలనీ, హయత్ నగర్ లో నివాసముంటున్నాడు. హయత్ నగర్, సూర్యనగర్ , కుంట్లూరు తదితర ప్రాంతాలలో తక్కువ ధరకు రూ. 15 లకు బియ్యాన్ని సేకరించి, వాటిని వనస్థలి పురం లో ఉండే నెహ్రూ కు ఎక్కువ ధరకు రూ 19 లకు అమ్మడం జరుగుతుందని తెలిపారు. పంచనామా అనంతరం 15 కింటాళ్ల బియ్యాన్ని , ఆటో ను సీజ్ చేసి, ఆటో డ్రైవర్ ను నెహ్రూ పై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలపడం జరిగింది.

# ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోనీ ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి అర్జీలను కలెక్టర్ కు సమర్పించడం జరుగుతున్నది. ఈ ప్రజావాణి ద్వారా సంబంధిత అధికారులు ప్రజల దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో (78) దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కరించడానికి ఆయా అధికారులకు పంపించడం జరుగుతున్నదని తెలిపారు. భూ సమస్యలు, సదరం సర్టిఫికెట్స్, వ్యక్తిగత సమస్యలు వంటి అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 31న నిబంధనలు పాటించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి వేడుకల్లో ప్రజలు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సింధూశర్మ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నగరంలో తనిఖీల కోసం ప్రత్యేకంగా 20 టీంలు ఏర్పాటు చేశామన్నారు. 31న అర్ధరాత్రి 12.30 గంటల తర్వాత ప్రజలు గుంపులు గుంపులుగా రోడ్లపై తిరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనుమతించిన సమయం మేరకే బార్లు, మద్యం షాపులు తెరిచి ఉంచాలని సూచించారు. అంతకన్నా ఎక్కువ సమయం నడిపితే చర్యలు తప్పవన్నారు. డీజేలు, పటాకులు కాల్చడాన్ని నిషేధించామని చెప్పారు.

# అర్ధరాత్రి రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటిపై 10 మంది దుండగుల దాడి

### దాడి చేసిన వారిలో నలుగురు మహిళలు కూడా ఉండటం విశేషం



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**
మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడుకేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఒక నిందుతుని అదుపులోకి తీసుకున్నారు వివరాల్లోకి వెళ్తే నిన్న అర్ధరాత్రి 12.40 గంటల ప్రాంతంలో ఆనంద్ బాగ్‌కు చెందిన చల్లపల్లి మల్లికార్జున్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటిపై కొంతమంది కిరాయి దుండగులు దాడి చేసి తీవ్రంగా చితకబాదారు. ఇంట్లో బీరువాలో ఉన్న 52 తులాల బంగారు నగలు, 8 లక్షల 42 వేల రూపాయల నగదు చోరీ చేసినట్లు బాధితుడు మీడియా సమావేశం నిర్వహించి వెల్లడించారు. అంతే కాకుండా బీరువాలో ఉన్న 41 ల్యాండ్ డాక్యుమెంట్లు తీసుకుని నాలుగు ఎంప్టీ బాండ్ పేపర్లపై తనను కొట్టి బలవంతంగా సంతకాలు తీసుకున్నట్లు బాధితుడు చల్లపల్లి మల్లికార్జున్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం చేయడమే కాకుండా సీసీ కేమారా డి.వి.ఆర్ ను సైతం దుండగులు ఎత్తుకెళ్ళినట్లు భాధితుడు మల్కాజిగిరి పోలీసులకు చేసిన ఫిర్యాదులో వెల్లడించారు. బాధితుని ఫిర్యాదు మేరకు మల్కాజిగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు ప్రారంభించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో జరిగిన ఆర్థిక లావాదేవీల కారణంగా తనపై దాడి జరిగిందని బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తనతో కలిసి రియల్ ఎస్టేట్ లో భాగస్వాములుగా ఉన్న ఎన్నారై లు కృష్ణమూర్తి, సీతారామశాస్త్రి లు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ప్రాథమిక సమాచారం తనకు లభించిందని బాధితుడు మీడియాకు వెల్లడించాడు. గతంలో తాము రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ముగ్గురం కలిసి భాగస్వాములుగా పనిచేశామని కొంత కాలానికి తమ మధ్య విభేదాలు రావడంతో ఎవరి బిజినెస్‌వాళ్ళు చేసుకుంటున్నామని అయితే ఈ నేపథ్యంలో తనకు రావలసిన డబ్బులు విషయంలో వారిని నిలదీసినందుకు వారు కక్షగట్టి తనపై కొంతమంది కిరాయి గుండాల ద్వారా దాడికి ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విచారణ చేపట్టి తనకి న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తనపై దాడికి ప్రయత్నించిన దుండగులు పక్కా స్కెచ్ ప్రకారం తన ఇంట్లోకి ప్రవేశించారని వెల్లడించారు. వీధిదీపాలను ఆపి సీసీ కెమెరాలను పగలగొట్టి మరి దుర్మార్గానికి పాల్పడ్డారని విచారణ వ్యక్తం చేశారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో కేవలం నాలుగు లక్షలు రూపాయలు మాత్రమే దొంగిలించారని తెలపడం ఏమిటని ప్రశ్నించారు? .

తన ఒంటిపై ఉన్న బంగారు నక్లెస్, చేతి కడియం, బీరువాలో ఉన్న మా అమ్మ బంగారు నగలు మొత్తం కలిసి 52 తులాలు బంగారం దొంగిలించారని, అలాగే 8 లక్షల 42 వేల నగదు దొంగిలించారని ఇవే కాకుండా 41 ల్యాండ్ డాక్యుమెంట్లను ఎత్తుకెళ్లారని వీటి వివరాలు పూర్తిగా ఎఫ్ఐఆర్ లో నమోదు చేయలేదని కేవలం నాలుగు లక్షల రూపాయలు మాత్రమే పోయినట్లు పేర్కొనడం ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే పోలీసులు పక్షపాతరహితంగా దర్యాప్తు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# "క్లీన్ క్యాంపస్ డ్రైవ్" కార్యక్రమాన్ని ప్రారంభించిన వైస్ చాన్సలర్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) గౌరవనీయ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి ఆధ్వర్యంలో "క్లీన్ క్యాంపస్ డ్రైవ్" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు, చీఫ్ ఇంజనీర్ డా. వెంకటేశ్వర రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, మరియు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

**కార్యక్రమం ఉద్దేశ్యం:**
ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం క్యాంపస్ పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని అనుకూలంగా రూపొందించడం, అలాగే విద్యార్థులు మరియు సిబ్బందికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం.
విద్యార్థుల్లో పరిశుభ్రత, పచ్చదనం గురించి అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఉపకులపతి తెలిపారు. ప్రతి నెల రెండు సార్లు, రెండు గంటల పాటు క్యాంపస్ పరిశుభ్రతను నిర్వహించాలని ఆయన సూచించారు.

**విజయవంతంగా నిర్వహణ:**
ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎస్. శోభా రాణి మరియు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా. ఎం. పద్మావతి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

**పర్యావరణం పచ్చగా, పరిశుభ్రంగా:**
క్లీన్ క్యాంపస్ డ్రైవ్ విద్యార్థులలో పరిశుభ్రతపట్ల శ్రద్ధను పెంపొందిస్తుందని, పచ్చదనాన్ని చాటించడంలో ఒక ఉదాహరణగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి






### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అదనపు కలెక్టర్ (స్థానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్ర గార్లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (79) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**




నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్సై అనిల్ మండల ప్రజలకు సూచించారు. నూతన సంవత్సరం సమీపిస్తున్న వేల మాచారెడ్డి మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్సులు ఏర్పాటు చేసిన మద్యం మత్తులో వాహనాలు నడిపిన వాహనాలను ఇష్టానుసారంగా నడిపిన,మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, నిషేధిత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించిన, మైనర్లు వాహనాలు నడిపిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది.కొత్త సంవత్సరం వేడుకలను ప్రజలు తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవలెను.2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ మండల ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ఐ అనిల్ తెలియజేశారు.

# బిక్కనూర్ గ్రామంలో ఎస్ బి ఐ సర్వీస్ పాయింట్ల ఏర్పాటుతో ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**




బిక్కనూర్ గ్రామంలో ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ఉండగా మరొకటి ఎస్బిఐ సర్వీస్ పాయింట్ పెట్టారని కైరంకొండ అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా కైరంకొండ అంజయ్య మాట్లాడుతూ 2018 సంవత్సరాల నుండి ఎస్బిఐ సర్వీస్ పాయింట్ నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా చెప్పాలంటే కరోనా టైంలో కూడా సర్వీస్ పాయింట్ నడిపించడం జరిగిందని, ఎస్బిఐ బ్యాంకు నుండి నా యొక్క ఎస్బిఐ సర్వీస్ పాయింట్ కు మధ్యలో మరొకరికి ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కష్టపడి 5.6లక్షలు పెట్టుబడి పెట్టి ఎస్బిఐ సర్వీస్ పాయింట్ నడిపించుకుంటే నామధ్యలో మరొకటి ఎస్బిఐ సర్వీస్ పాయింట్ పెట్టడం ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పైన ఆర్.టి.ఐ. కామారెడ్డిలో సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎస్బిఐ జనరల్ మేనేజర్ కు, ఆర్టిఐ కమిషనర్ కు సమాచార హక్కు చట్టం చైర్మన్ కూడా కు ఫిర్యాదు చేయడం జరిగిందని వెంటనే అశోక్ చౌహాన్ రావడం జరిగిందని తొందరలోనే కొత్తగా పెట్టిన ఎస్బిఐ సర్వీస్ పాయింట్ తొలగిస్తానని చెప్పడం జరిగిందని,కానీ రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు అక్కడనుండి సర్వీస్ పాయింట్ ను తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దీనిపైన జిల్లా కలెక్టర్ స్పందించి నాకు న్యాయం చేయాలని కోరారు.

# అమిత్ షాకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం




**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని అమరవీరుల స్థూపం వద్ద అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి.రాములు సీపీఎం నాయకులు అశోక్ నాగరాజు ఐఐటీయూ మల్లేశం సీపీఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి తెల్ల దేవరాజు పండుగ పోశాలు ఆకుల ఆంజనేయులు కుమ్మరి చిన కొమురయ్య ఎడవెల్లి శ్రీనుసినిపెల్లి లింగమూర్తి పండుగ చంద్రయ్య తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ సబ్ కోర్ట్ ఏజిపిగా బొడ్డు ప్రశాంత్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ సబ్ కోర్ట్ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ఏజీపీగా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన న్యాయవాది బొడ్డు ప్రశాంత్ కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా బొడ్డు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి కక్షిదారులకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు. ఏజీపీ నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొడ్డు ప్రశాంత్ కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లూరి శ్రీనివాస్ కు ఘన సన్మానం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడలో ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాజన్నసిరిసిల్ల జిల్లా టీఏస్టేయూ జిల్లా అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాములు గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు నెరేళ్ల శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పోతుగంటి వెంకటేష్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు.అలాగే విశ్వహిందూ పరిషత్ నాయకుడు గడప కిషోర్ రావు కొల్లూరి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఎన్నిక కావడం హర్షణీయమని కొనియాడారు. ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో వరించాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మరింత పట్టుదలతో పని చేయాలని కోరుకున్నారు.అనంతరం వారికి కొల్లూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బ శ్రీనివాస్ గౌడ్ అంబాటి చంద్ర శేఖర్ అన్నారం సాగర్ విక్రమ్ వంశీలు ఉన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారులుగా ప్రమాణ స్వీకారం

## ప్రమాణ స్వీకారం చేసిన సిరిపోతు శ్రీరాములు




దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారులుగా దేవరకొండ పట్టణానికి చెందిన సిరిపోతు శ్రీరాములు హైదరాబాదులో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ మాజీ ఎంపీ ఆనంద భాస్కర్ చే రాష్ట్ర సలహాదారులుగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చేనేత ఐక్యవేదిక బలోపేతం కోసం తన పూర్తి సహకారం అందిస్తానని తెలంగాణ చేనేత ఐక్యవేదిక సలహాదారులుగా తనను నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులుగా గడ్డం వెంకటయ్య యాదవ్

## కార్యవర్గ కమిటీ ఎన్నిక



నేరేడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త

అఖిలభారత యాదవ సంఘం నేరేడుగోమ్ము మండల అధ్యక్షుడుగా తిమ్మాపురం మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య యాదవ్ ను నియామకం చేసినట్లు నలగొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పూర్తిస్థాయిలో కమిటీని సమన్వయం చేసుకుంటూ భవిష్యత్తు కార్య చరణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ తనతోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ ఉపాధ్యక్షులు గా కాతిక వెంకటయ్య, బొమ్మ అచ్చయ్య, శ్రీపతి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య , కార్యదర్శులుగా బోడవెంకటయ్య, టేకులపల్లి ధనయ్య ,సంయుక్త కార్యదర్శులుగా కుంటి గొర్ల నాగరాజు, గంగుల కృష్ణ, ప్రచార కార్యదర్శిగా బైకాని సాలయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి కానొక్కటే కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నేతల అంజయ్య నేతల వెంకటయ్య, బక్కతట్ల కాశయ్య,లు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

# వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా 15వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన, మరియు అష్టోత్తర శతనామావళి. గోత్రనామార్చన. సేవా కాలము. ఆరిగింపు. స్వామివారికి. అమ్మవారికి. ఆల్వార్లకు. మంగళ శాసనము. 15వ పాసుర తాత్పర్యం దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ. తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మెరిగా కవిత. వేముల నరసింహారావు, కోలకృష్ణ ప్రసాద్. పెనుబల్లి హనుమంతరావు, మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని గోపాలం. యరగాని పూర్ణ, రాగం లింగయ్య, యరగాని నరసింహారావు, వెంకటేశ్వర్లు, మాడుగుల కనకయ్య, చిన్న మల్లయ్య, వీరస్వామి, ముడుంబై లక్ష్మీ, కొత్త కళావతి, అనసూర్యమ్మ, ఉషారాణి. అరుణమ్మ. పుష్ప. లక్ష్మి, నాగమణి, రూప. స్వాతి. అనుష. సక్కుబాయమ్మ. ఎలమంచమ్మ, సావిత్రమ్మ, నవిత, స్వప్న, మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో 31 డిసెంబర్ జరుపుకోవాలి

## 31 రాత్రి 10 గంటల నుండి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం

## మద్యం తాగి వాహనాలు నడపరాదు

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## దేవరకొండ సీఐ నరసింహులు

దేవరకొండ నీలగిరి వార్త




దేవరకొండ పట్టణ గ్రామీణ పరిసర ప్రజలు డిసెంబర్ 31 ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని దేవరకొండ సిఐ నరసింహులు అన్నారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుండి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని మద్యం తాగి వాహనాలు నడిపిన అర్ధరాత్రి ఇష్టాను సారంగా వ్యవహరించిన ఇతరులకు ఇబ్బంది కలిగించిన చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణంలో ఆర్కెస్ట్రా డీజే మైకులను పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని త్రిబుల్ డ్రైవింగ్ రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తూ చెక్కర్లు కొట్టి పోలీసులకు దొరికితే చర్యలు తప్పవమని ఆయన తెలిపారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# వైద్యుడి దాతృత్వం ప్రభుత్వ పాఠశాలకు లక్ష రూపాయల విరాళం

## గత 48 సంవత్సరాలుగా మండల ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వేదం ఆంజనేయ శాస్త్రి.

## ఒక్క రూపాయితో వైద్య సేవలు అందించిన ఘనత ఆయనదే. మండల ప్రజలు శాస్త్రి గారు, అయ్యగారు అని పిలుచుకునేవారు.




నీలగిరి వార్త, కొండమల్లేపల్లీ:

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన వేదం ఆంజనేయ శాస్త్రి కొండమల్లేపల్లి పట్టణంలో లక్ష్మీ క్లినిక్ పేరుతో 1977 సంవత్సరంలో హాస్పిటల్ ఏర్పాటు చేసినారు. అప్పుడు కొండమల్లేపల్లి ప్రాంతం వెనుకబాటులో ఉండడం వలన అతను తన దగ్గరకు వచ్చిన వారికి ఒక్క రూపాయితో వైద్య సేవలు అందించేవారు. అప్పటినుండి ఇప్పటివరకు మండల ప్రజలకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యం అందించి అందరి మన్ననలు పొందారు. తన భార్య వేదం అరుణ గత కొన్ని సంవత్సరాల క్రితం అకాల మరణం పొందారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం విద్యార్థులకు, పేదవారికి దానధర్మాలు చేసుకుంటూ వచ్చేవారు. కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం తన అనుచరుడు కృష్ణయ్య ద్వారా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామావత్ నాగేశ్వరరావుకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. పెట్టి లక్ష రూపాయలను పాఠశాల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు వారిని అభినందించారు. ఈ ఫిక్స్ డిపాజిట్ ద్వారా ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీ రూపాయలను 9వ తరగతి చదివే విద్యార్థులలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వాల్సిందిగ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల విద్యాధికారి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, జాను నాయక్, సైదా నాయక్, నరసింహ, ప్రభావతి, నాగమణి, శ్రీధర్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపు తండాలో ఉచిత మెగా వైద్య శిబిరం

## గ్రామీణ ప్రాంతాలకు లయన్స్ క్లబ్ ఉచిత వైద్య సేవలు

## 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు మందులు అందజేత

## 25 మందికి కంటి శాస్త్ర చికిత్స గుర్తింపు

## పేదల కోసం లయన్స్ క్లబ్ సేవలు




దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరాల ద్వారా వందలాది మందికి అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. యశోద మలక్పేట ఆసుపత్రి వైద్యులచే నేరడుగోమ్ము మండలంలోని గుర్రపు తండాలోని అలేతియ బంజారా పాఠశాలలో సోమ వారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జెన్సిక లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించి ఏర్పా




టు చేశారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరంలో 300 మంది ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు . 25 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడా నికి గుర్తించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ అందరికీ వైద్యం అందాలనే సంకల్పంతో లయన్స్ క్లబ్ మారుమూల గ్రామాలను ఎం చుకొని వారి పరిరక్షణ కోసం పనిచేస్తుందని ఏ గ్రామంలోనైనా వైద్య శిబిరాలు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామని గ్రామీణ ప్రజల సహకారం అందిస్తే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, జెర్సీ వనం బిక్షమయ్య, లయన్ ఎం జె ఎఫ్ డి సి గాజుల రాజేష్, చీదేళ్ళ వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాస్ క్యాంపు ఇన్చార్జి కర్నాటి పురుషోత్తం, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య, గుద్దేటి జంగయ్య, దినేష్ , అలేతియ పాఠశాల నిర్వహకులు శ్రీనివాస్, శ్రీను ప్రిన్సిపాల్ జన్సిక, హరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు వార్షిక నివేదిక

## పెద్దఎత్తున బంగారం, వాహనాలు, మోటార్ల రికవరీ... దొంగల అరెస్టు, కేసుల నమోదు...

## వరదల సమయంలో ప్రజలకు సేవ చేయడంలో ముందంజలో జిల్లా పోలీసులు

## సమర్థవంతంగా పనిచేస్తున్న జిల్లా పోలీసులు....



ముఖ్యమైన కేసుల చేదన

1. కోదాడ రూరల్ పిఎస్ పరిధిలో 32.5 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేయడం జరిగినది. ఈకేసులో నింధితులైన ఎన్ టి ఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన 53 సంవత్సరాల వ్యక్తి ఎ1 పసుపుల నర్సింహారావు, ఖమ్మం పట్టణానికి చెందిన 23 సంవత్సరాల వ్యాపారి ఎ-4 ఆత్మకూరు జగదీష్ ఇరువురు కూడా అలవాటుగా ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారు అని గుర్తించి మళ్ళీ ఇలాంటి నేరానికి పాల్పడవద్దు అనే ఉద్దేశ్యంతో ఇరువురిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగినది.

2. మేళ్లచెరువు పిఎస్ పరిధి డెకాయిటీ దొంగతనం కేసును 12 గంటల్లో ఛేదించి దొంగల నుండి



రూ.1.62 లక్షల విలువగల 6.5 తులాల భంగారం, 12000 వేల విలువగల 30 తులాల వెండి, రూ.3.5 లక్షల విలువగల నేరానికి వాడిన ఇన్నోవా కారు, సీజ్ చేయడం జరిగినది. 5 గురు నింధితులను రిమాండ్ కు తరలించడం.

3. గ్రామాలలో పొలాల వద్ద, రోడ్ల పక్కన రైతులు పెట్టిన ట్రాక్టర్ ట్రక్కు లను దొంగాలిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి వారి నుండి 19 ట్రాక్టర్ ట్రక్కులు, ఒక ట్రాక్టర్ ఇంజన్ నుంసీజ్ చేయడం జరిగినది.

4. వ్యవసాయ అవసరాల కోసం కాల్వ గట్లపై, బావులపై రైతులు అమర్చిన విద్యుత్ మోటార్లు దొంగతనం చేస్తున్న దొంగల ముఠా ను అరెస్ట్ చేయడం జరిగినది. దొంగల నుండి 26 కేసుల్లో 4.34 లక్షల విలువగల 31 మోటార్లు, 135 మోటార్ల నుండి దొంగిలించిన మోటార్ కోర్ (కాఫర్ వైర్) అమ్మగా వచ్చిన 10.01 లక్షల నగదు సీజ్ చేసి దొంగలను రిమాండ్ కు తరలించడం జరిగినది.

5. వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలపై నిఘా ఉంచి సిసిఎస్ పోలీసు, సూర్యాపేట పట్టణ, కోదాడ పట్టణం, మునగాల, తిరుమలగిరి పోలీసు 14 మంది దొంగలను పట్టుబడి చేసి దొంగతనానికి గురైన 53 బైక్స్, 2 కార్లు స్వాదినం చేసుకుని దొంగలను రిమాండ్ కు పంపడం జరిగినది.

6. వరదలు : సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల్లో జిల్లా పోలీసు సిబ్బంది బాగా పని చేశారు. వరదల్లో చిక్కుకున్న 56 మందిని సురక్షితంగా రక్షించారు.

# కేంద్ర హెూం శాఖమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

## సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 30

మునగాల:పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ ఎగతాళి చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం సందర్భంగా సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా హెూం శాఖ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడిన తీరు ఒంటినిండా మనువాదం భావాలను నింపుకొని అంబేద్కర్, ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరాణి కించపరచడమేనని అన్నారు ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం ఇలా అవమానిస్తూ మాట్లాడటం సరి అయినది కాదని అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ







జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా,జూలకంటి విజయలక్ష్మి, మండల కమిటీసభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, మండవ వెంకటాద్రి,మల్లారెడ్డి, సైదులు,కిన్నెర వెంకన్న, తదితరులుపాల్గొన్నారు.

# కట్ట కొమ్ముతాండ వడ్డరిలకు పట్టాలు అందించాలి

## ఆర్డీవోకు వినతి పత్రం అందించిన గ్రామస్తులు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని కట్ట కొమ్ము తండా లోని 123 సర్వే నెంబర్ లో 25 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న 59 మంది కుటుంబాలకు ఎన్నో ఏళ్లుగా పట్టాలు లేవని కట్ట కొమ్ముతాండ మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సర్వేను కొనసాగిస్తుండడంతో సోమవారం స్థానిక ఆర్డిఓ రమ ణారెడ్డిని కలిసి 123 సర్వే నెంబర్లు 59 మందికి పట్టాలు లేవని ఇం దిరమ్మ ఇండ్లకు అర్హులు కాలేకపోతున్నారని ప్రస్తుతం గుడిసెల్లో నివసిస్తూ జీవిస్తున్నారని వారికి పట్టాలు ఇచ్చినట్లయితే ఇందిరమ్మ ఇండ్లకు అర్హులవుతారని ఆర్డీవోకు విన్నవించారు. ఆర్డిఓ వినతులను స్వీకరించి రెవెన్యూ తాసిల్దారును సంప్రదించాల్సిందిగా సూచించి నట్లు మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ తెలిపారు.

# ఇటుక బట్టీల కార్మికులతో సమావేశం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

నియోజకవర్గంలో ఇటుక బట్టీలలో పనిచేయు కార్మికుల యొక్క వేతన ఒప్పందం గురించి, ఈరోజు మిర్యాలగూడ రోడ్డు లోని పాత చింతల మిల్లు ప్రాంగణంలో, హుజూర్నగర్ ప్రాంత ఇటుక బట్టి యజమానులు మరియు కార్మికుల యొక్క, సమావేశం , ఏర్పాటుచేసి కార్మికుల యొక్క త్రైవార్షిక అగ్రిమెంట్, గురించి, యూనియన్ గౌరవ అధ్యక్షులు మరియు రాష్ట్ర %×చీఖజ% ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ గారు పాల్గొని చర్చలు మొదలు పెట్టడం జరిగినది, ఇటుక బట్టి యజమానులు సానుకూ లంగా స్పందించడంతో కొంతమేర చర్చలు సఫలం కావడం జరిగినది, పూర్తిస్థాయి ఒప్పందం కొరకు వాయిదా వేయడం జరిగినది, అనంతరం కార్మికులందరికీ చేత, ఐ ఎల్ ఓ మరియు ఐటియుసి సూచనల మేరకు, సమాన పనికి సమాన వేతనం, ఎనిమిది గంటల పని విధానాన్ని, కచ్చితంగా అమలు చేయాలని ప్లకార్డులను కార్మికుల ద్వారా ప్రదర్శించడం జరిగినది కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, జిల్లా కార్యదర్శి చింతకాయల రాము, సలిగంటి జానయ్య,కందుల వెంకన్న,పాలకూరి లాలు, తాతారావు, మంగా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద మున్సిపల్ మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ధర్నా





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పోలీసుల నుండి ముందస్తు అనుమతి పొందిన మెప్మా యూ నియన్ రాష్ట్ర నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడ పురపాలక సంఘం పరి ధిలో విధులు నిర్వహిస్తున్న 15 మంది మెప్మా సిబ్బంది ఆర్పీ లను ముందస్తుగా వేకువ జాము నే హైద్రాబాద్ లో అదుపులోకి తీసుకున్న పోలీసులు అని తెలి పారు ధర్నాకు అనుమతి ఇచ్చారు అరెస్టు చేశారు అని తెలిపారు.

# కామారెడ్డి అదనపు ఎస్పీగా చైతన్యరెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమ వారం సీఎస్ శాం తికుమారి ఉత్త ర్వులు జారీ చేశారు. త్వరలో ఆమె బాధ్యతలు స్వీక రించనున్నారు. గతం లో నిజామా బాద్‌లో ట్రెయినీ ఐపీఎస్‌గా పని చేశారు.

## ముగ్గురు ఆత్మహత్యల పై పలు విధాలుగా విచారణ చేపడుతున్నాం




### కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లాలో సంచలనం సృష్టించిన ముగ్గురు ఆత్మహత్యల ఘటనపై ఎస్పీ సింధూశర్మ స్పందించారు. ఆత్మహత్య చేసుకున్న సమయంలో ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరని తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏడాది క్రైమ్ నివేదికపై నిర్వహించిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఈ నెల 25న సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఆత్మహత్యలకు గల కారణాలను విచారణ చేస్తున్నామన్నారు. అక్కడ జరిగిన ఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్ష్యులు లేరని, అవి ఆత్మహత్యలా, ప్రమాదకరంగా జరిగిందా.. కాపాడే క్రమంలో జరిగాయా అనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్ సంభాషణల ఆధారంగా ఆ ముగ్గురు చెరువు దగ్గరకు వచ్చారని తెలుస్తోందన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బైకుపై పొందుర్తి వరకు వచ్చారని తెలిపారు. కానిస్టేబుల్ శ్రుతి గర్భవతి అనే పుకార్లు వట్టివేనని.. పోస్టుమార్టం రిపోర్టులో ఏం రాలేదన్నారు. పోస్టుమార్టం నివేదిక, ముగ్గురి మొబైల్ ఫోన్లు, నీటి నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించామని తెలిపారు. కేసు విచారణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. వీలైనంత తొందరలో నిజానిజాలను తెలియజేస్తామని పేర్కొన్నారు.

## జన ఆవాసాల నడుమ ఉన్న గ్యాస్ ఏజెన్సీ లను తరలించాలి



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 30

జనావాసాలకు దూరంగా ఉండవలసిన వివిధ కంపెనీల గ్యాస్ ఏజెన్సీ గోదాములు జనావాసలా మధ్యనే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. ఆదివారంనాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఖమ్మం నగర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య వత్తగా పాల్గొని ప్రసంగిస్తూ అనేక గ్యాస్ కంపెనీలు జనావాసాల మధ్యనే ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్నారని గ్యాస్ సిలిండర్ల వ్యాపారం కొనసాగిస్తున్న,సివిల్ సప్లై అధికారులు స్పందించడం లేదని ఆయన అన్నారు. ప్రారంభంలో ఊరికి దూరంగా ఏర్పాటుచేసిన ఈ కంపెనీలు నగరం విస్తీర్ణంతో జర జనవాసాల మధ్యకు వచ్చాయని అయినా నిబంధనల ప్రకారం జనావాసాల నుండి దూరంగా గ్యాస్ ఏజెన్సీలు తరలించాలని ఉన్నా కూడా అధికారులు గాలికి వదిలేసారని ఆయన అన్నారు సరైన నిర్వహణ లేకపోతే అనుకోని ప్రమాదం జరిగితే వందలాది ప్రాణాలు గాల్లో కలిసిపోతే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఖమ్మం నగరంలో ఉన్న అన్ని గ్యాస్ ఏజెన్సీ గోదాములను ఊరు వెలుపలకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూలు చేయటం ప్రభుత్వ కేటాయించిన దానికంటే వెయిట్ తక్కువగా ఉంటున్న గ్యాస్ బండలు అనేకం ప్రజలకు సరఫరా అవుతున్నాయని ఆయన అన్నారు.గ్యాస్ ఏజెన్సీల అక్రమాలపై సివిల్ సప్లై అధికారులు స్పందించాలని ఆయన కోరారు.తక్షణమే గ్యాస్ గోడౌను నగర వెలుపలకు తరలించాలని కోరారు. ఫెడరల్ వ్యవస్థకు ఖూనీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలుచేస్తూ కేంద్రీకృత పాలనకు ఉపయోగించుకోవటం కోసమే జమిలి ఎన్నికలు తీసుకొస్తున్నారని ప్రాంతీయ పార్టీల మడుగుల స్థానిక ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా జమిలి ఎన్నికలు తీసుకొస్తుందని .ఈ విధానంపై పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు ఉద్యమించాలని ఆయన కోరారు. రాష్ట్రాల హక్కుల పై కేంద్ర పెత్తనంచేయాలని చూస్తుందన్నారు.పాసిస్ట్ ప్రమాదం దేశానికి పొంచి ఉన్న నేపథ్యంలో దానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కేంద్రం చేసే కుట్రలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సందర్భంగా డిమాండ్ చేశారు

ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులుకే. శ్రీనివాస్ ఇమ్మడివెంకటేశ్వర్లు జిక్కుల భరత్ ర్ సత్తార్ మియా వి వెంకటేష్ కొమరయ్యచిలకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ఆధునికరించి నూతన భవనము నిర్మించాలి: జాతీయ మానవ హక్కుల సంఘం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాచలంలో ఉన్నటువంటి గ్రంథాలయాన్ని సోమవారం జాతీయ మానవ హక్కుల సంఘం నూతన కమిటీ సందర్శించి గ్రంథాలయం లోపల ఉన్నటువంటి సమస్యలను గురించి విద్యార్థులతో చర్చించి గ్రంథాలయం కు కావలసిన వసతులు ప్రస్తుతం ఉన్న అవసరాలు గురించి మాజీ గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు తో మరియు లైబ్రేరియన్ ఎస్కే జానీ తో చర్చించి ప్రస్తుతం కావలసినటువంటి మౌలిక వసతులు గురించి తెలుసుకున్నారు.

జాతీయ మానవ హక్కుల సంఘం నూతన కమిటీ నిర్ధారించిన ముఖ్యమైన అంశాలు

ప్రస్తుతం ఉన్నటువంటి భవనము వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు కారుతుంది కావున వెంటనే పాత భవనం తొలగించి రెండు అంతస్తుల నూతన భవనము నిర్మించాలి,

గ్రంథాలయంకు కేటాయించిన స్థలంలో ఆధునిక అన్ని వసతులతో కూడిన నూతన ఆడిటోరియం నిర్మించాలి,

ప్రస్తుతం విద్యార్థులకు ఎప్పటినుంచో గ్రంథాలయంలో మరుగుదొడ్ల సమస్య ఉన్నది కావున వెనువెంటనే విద్యార్థులకు మరుగుదొడ్లను నిర్మించాలి,

గ్రంథాలయంలో ఎప్పటికప్పుడు కొత్త ఎడిషన్ పుస్తకాలను, బిట్ ప్రాక్టీస్ పుస్తకాలను అందుబాటులోకి ఉంచాలి,

గ్రంథాలయం పరిసరాల పరిరక్షణ కొరకు నూతన కాంపౌండ్ వాల్ నిర్మించాలి ఇది లేకపోవడం వలన గ్రంథాలయంలోకి పశువులు, కుక్కలు పందులు సైర విహారం చేస్తున్నాయి

గ్రంథాలయాలలో 24 గంటల సీసీ కెమెరాలు అందుబాటులో ఉంచి ఈవో మరియు ఐటీడీఏ పిఓ నిఘానేత్రంలో ఉంచాలి,

పాతకాలం లాగా గ్రంథాలయంలో వారానికి ఒకసారి విద్యార్థులకి సివిల్ సర్వెంట్ అధికారులతో నిర్ణీత సమయం పాటు స్పెషల్ క్లాసులు నిర్వహించాలి,

గ్రంథాలయాల ఆర్థిక వనరుల కోసం గ్రంథాలయం కాంపౌండ్ వాల్ వెంబడి గ్రంథాలయ పరిధిలో చిన్న చిన్న షాపులను నిర్మించి వాటి ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రంథాలయ అభివృద్ధికి ఉపయోగించాలి,

అని జిల్లా కలెక్టర్ కి, ఐ టి డి ఏ పి ఓ భద్రాచలం కి, గ్రామపంచాయతీ ఈవో కి మరియు స్థానిక ఎమ్మెల్యే కి సూచించారు. ఈ కార్యక్రమంలో లిజాతీయ మానహ హక్కుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోడుతూరి ప్రేమ్ సాయి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ బాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు మరియు లైబ్రేరియన్ ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### వేములవాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల వేములవాడలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యరంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డా.వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు సోమవారం వేములవాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి మద్దతు కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉంటానని అన్నారు. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని స్పష్టం చేశారు పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని విద్య రంగం నుండి తాను ఎమ్మెల్సీగా బరిలోకి దిగుతున్నాని విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలోకిలైబ్రరీలకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలాచోట్లతన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజల సౌకర్యార్థం ఎన్ఎస్పీ కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 30




నగరం రోజురోజుకు అభివృద్ధి అవుతున్నది విస్తరణలో కూడా అభివృద్ధి చెందుతున్నది గ్రామీణ ప్రాంతాల నుండి చిరు వ్యాపారం చేసుకోవడానికి పిల్లల చదువుల నిమిత్తం ఖమ్మం నగరం వచ్చి జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి నేడు ఖమ్మం నగరంలో ఉన్నది ఖమ్మం 1వ డివిజన్ కైకొండే గూడెం రాజీవ్ నగర్ గుట్ట మంచిగంటి నగర్ యూపీహెచ్ కాలనీకి మరియు వికలాంగుల కాలనీ మధ్యగా ఉన్నటువంటి ఎన్ఎస్పీకే నేలపైన బ్రిడ్జి నిర్మాణం చేపడితే ప్రజలు ఖమ్మం నగరానికి రవాణా సౌకర్యం తక్కువ దూరంలో ఉంటుంది వివిధ పనుల కోసం ఖమ్మం వచ్చే వారికి చార్జీలు కూడా తగ్గే అవకాశం ఉంటది కాబట్టి తక్షణమే ఖమ్మం నగరపాలక కమిషన్ గారు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ గారికి మెమోరడం ఇవ్వడం జరిగింది అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పార్టీ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలకు ప్రయాణం తగ్గించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వికలాంగుల కాలనీకి రాజీవ్ నగర్ గుట్టకు మధ్య ఉన్న ఎన్ఎస్పి కెనాల్ పైన బ్రిడ్జి నిర్మాణం చేపడితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారన్నారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు సిహెచ్ శిరోమణి ఆవులు మంగతాయి శోభ మరియు పార్టీ వన్ టౌన్ కమిటీ కార్యదర్శి జాలాది లెనిన్ ములకలపల్లి లక్ష్మీనారాయణ సిద్దిరాల నాగయ్య జక్కుల భరత్ బొమ్మకంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమీత్ షా రాజ్యాంగ ద్రోహి.. పదవి నుంచి వెంటనే తప్పుకోవాలి

### వామపక్షనేతల డిమాండ్.. దిష్టిబొమ్మ దగ్ధం



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 30 :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ను పార్లమెంట్లో కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా రాజ్యాంగ ద్రోహి అని వామపక్షనేతలు ఆరోపించారు. ఆయనకు పదవిలో కొనసాగే కనీస అర్హత లేదని పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. సి.పి.ఐ, సి.పి.ఎం., సి.పి.ఎం (ఎం.ఎల్) మాస్ లైన్, సి.పి.ఐ (ఎం.ఎల్) ఎన్డీ ఆధ్వర్యంలో సోమవారం సి.పి.ఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్ళి బైపాస్ రోడ్ లో అమిత్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నేతలు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సబ్బండ వర్గాల అందరికీ హక్కులు, సంక్షేమ అర్హతులు కల్పించారని వారు తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చిన అమిత్ రాజ్యాంగ నిర్మాతనే కించపరిచారని, ఎం.పి.గా, మంత్రిగా ఆయన కొనసాగే నైతిక హక్కులేదన్నారు. బీజేపీ ఈ దేశానికి ప్రమాదకరంగా మారిందని భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి పాలన చేయాలనే ప్రయత్నంలోనే బీజేపీనేతలు రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారని వారు తెలిపారు. మతోన్మాధం రెచ్చకొట్టడం ద్వారా రాజకీయ లబ్దిపొందుతున్న బీజేపీ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తుందన్నారు. అమీత్ రాజీనామా చేయక పోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, సి.పి.ఎం. జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వై. విక్రమ్, మాస్లైన్ జిల్లా కార్య దర్శి వర్గసభ్యులు ఆవుల అశోక్, ఎన్డీ నాయకులు రాజేంద్ర ప్రసాద్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎన్.కె.జాని మియా, ఏపూరి లతాదేవి, కొండపర్తిగోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, నాయకులు పగిడిపల్లి ఏసు, యడ్లపల్లి శంకరయ్య, సి.పి.ఎం నాయకులు మాదినేని రమేష్, యర్రా శ్రీను, నాగేశ్వరరావు, ఎం. ఎల్. నాయకులు, సి.వై.పుల్లయ్య, ఝాన్సీ, శిరోమణి పాల్గొన్నారు.

## విద్యార్థి పోరాటాల వేగు చుక్క: ఎస్ఎఫ్ఐ

### ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై విక్రమ్




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 30

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 55 ఏళ్ల అలుపెరగని త్యాగాల బాటలో నడిచిన ఎస్ఎఫ్ఐ

జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ ప్రభుత్వడిగ్రీ కళాశాల ఉమెన్స్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల వద్ద ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై విక్రమ్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ లు ముఖ్యఅతిథులు గా హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమ పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రియ విద్యా విధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సదానందం జిల్లా జిల్లా నాయకులు వినోద్, మనోజ్, రమ్య ,సుశీల,రాగిణి, పూజిత, అలేఖ్య, త్రినాథ్, సంగీత్ , అంజలి ,భవాని, సింధు, శ్రావ్య ,శరణ్య, హారిక విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల సర్వేని వేగంగా పూర్తి చేయాలి - డిపిఓ ఆశాలత





ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 30

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం, వల్లభి తదితర గ్రామాలలో జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు..లోపాలు లేకుండా సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు వారి వెంట మండల పంచాయితీ అధికారి వాల్మీకి కిషోర్,ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇందిరనగర్ ప్రభుత్వ పాఠశాలలో అయోడిన్ లోపం పై స్కూల్ పిల్లలకు అవగాహన సదస్సు




ఖమ్మం నీలి గిరి వార్త డిసెంబర్ 30:

ఇందిరనగర్ ప్రభుత్వ పాఠశాలలో అయోడిన్ లోపం మీద ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ వారు నిర్వహించిన అవగాహనా సదస్సు కు డాక్టర్ మౌనిక హాజరై అయోడిన్ గురించి మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల వచ్చే సమస్యలు , అధికం అయితే వచ్చే సమస్యల గురించి వివరిస్తూ అయోడిన్ సమస్యల సులభంగా పిల్లలకు అర్థమయ్యేలా ఎల్ ఈడీ తెరను వినియోగిస్తూ చెప్పడం జరిగింది . అలాగే అయోడిన్ అంశం మీద పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ స్నేహలత , ఉపాధ్యాయ బృందం సుధారాణి , యోగేశ్వరి , శశికల , నాగశ్రీ రాజేంద్ర ప్రసాద్ , సాగర్ , రామ్ నాథ్ తో పాటు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్టాఫ్ నాగఫణి , ఉపేందర్ , సునీత , స్వప్న , నవీన్ , స్వప్న తదితరులు పాల్గొన్నారు .

## అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలి లిపిలో క్యాలెండర్ రూపొందించిన అంధ విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంధ విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసీపోకుండా అన్ని రంగాల్లో వారి ప్రతిభను కనపరుస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను పోత్సహించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 4వతేదీన లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల స్థాపకుడు దివంగత శ్రీ నలివేల కుమారస్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాఠశాల నిర్వహకులు, విద్యార్థులు ఎంపీ డా.కడియం కావ్య ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నలివెల కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.